**96వ అధ్యాయం**

# ٩٦ ـ بَابُ وَدَاعِ الصَّاحِبِ وَوَصِيَّتِهِ عِنْدَ فِرَاقِهِ لِسَفَرٍ وَغَيْرِهِ وَالدُّعَاءِ لَهُ وَطَلَبِ الدُّعَاءِ مِنْهُ

# బంధుమిత్రుల్ని సాగనంపినప్పుడు హితవు చెప్పి మరీ సాగనంపాలి, వారి శ్రేయస్సు కోసం ప్రార్థించాలి. తమకోసం కూడా ప్రార్థించమని వారిని కోరాలి

قال الله تعالى: ﴿ وَوَصَّىٰ بِهَآ إِبۡرَٰهِـۧمُ بَنِيهِ وَيَعۡقُوبُ يَٰبَنِيَّ إِنَّ ٱللَّهَ ٱصۡطَفَىٰ لَكُمُ ٱلدِّينَ فَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسۡلِمُونَ ۝١٣٢ أَمۡ كُنتُمۡ شُهَدَآءَ إِذۡ حَضَرَ يَعۡقُوبَ ٱلۡمَوۡتُ إِذۡ قَالَ لِبَنِيهِ مَا تَعۡبُدُونَ مِنۢ بَعۡدِي قَالُواْ نَعۡبُدُ إِلَٰهَكَ وَإِلَٰهَ ءَابَآئِكَ إِبۡرَٰهِـۧمَ وَإِسۡمَٰعِيلَ وَإِسۡحَٰقَ إِلَٰهًا وَٰحِدًا وَنَحۡنُ لَهُۥ مُسۡلِمُونَ ﴾ [البقرة: ١٣٢ ـ ١٣٣].

وأما الأحاديث:

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

“ఇదే (ఇస్లాం) మార్గంలో నడవండి అని ఇబ్రాహీమ్ తన సంతానానికి హితోపదేశం చేశాడు. ఈ ఉపదేశాన్నే యాఖూబ్ కూడా తన సంతానానికి చేశాడు: “నా బిడ్డలారా! ఈ ధర్మాన్నే అల్లాహ్ మీ కొరకు ఎన్నిక చేశాడు. కనుక మీరు మరణించే వరకూ ముస్లిములు గానే ఉండండి.” యాఖూబు మృత్యు దశలో ఉన్నప్పుడు మీరు అక్కడ ఉన్నారా? మర ణించే ముందు అతను తన కుమారులను ఇలా అడిగాడు : “బిడ్డలారా! నా తరువాత మీరు ఎవరిని ఆరాధిస్తారు?” వారంతా ఇలా సమాధానం చెప్పారు: “మీరూ, మీ పెద్దలైన ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్ దేవుడుగా భావించిన ఆ ఏకైక దేవుణ్ణే మేమూ ఆరా ధిస్తాం. మేము ఆయనకే ముస్లిం (విధేయు) లయి ఉంటాం.”

*(అల్ బఖర : 132, 133)*

పై దివ్య ఖుర్‌ఆన్ సూక్తుల్లో హ్రజత్ యాఖూబ్ (అలైహి) చరమ దశలో తన సంతానానికి హితోపదేశం చేశారు. ఈ సూక్తు లను ఆధారంగా చేసుకొని గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ప్రయాణ సమయాల్లో కూడా వెళ్ళేవారికి హితోపదేశం చేయవచ్చని అంటు న్నారు. అదీగాకుండా మృత్యు దశను గుర్తించటం చాలా కష్టం. మరో వైపు స్థాని కంగా ఉండేటప్పటికన్నా ప్రయాణాల్లో ఉన్నప్పుడు మనిషి మృత్యు వాతనపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంచేత ప్రయాణానికి బయలుదేరేవారికి హితోపదేశం చేసి సాగ నంపటం అన్ని విధాలా ఉత్తమం.

٧١٢ ـ فمنها حَديثُ زيدِ بنِ أَرْقَمَ رضي الله عنه ـ الذي سبق في باب إكرام أَهْلِ بَيْتِ رسولِ الله ﷺ ـ قال: قامَ رسولُ اللهِ ﷺ فِينا خَطِيباً، فَحَمِدَ اللهَ، وَأَثْنى عَلَيْهِ، وَوَعَظَ وَذَكَّرَ، ثُمَّ قال: «أَمَّا بَعْدُ، أَلا أَيُّها النَّاسُ إنَّمَا أَنا بَشَرٌ يُوشِكُ أَنْ يَأْتِيَ رَسُولُ رَبِّي فأُجِيبَ، وَأَنَا تَارِكٌ فِيكُمْ ثَقَلَيْنِ: أَوَّلُهُمَا: كِتَابُ اللهِ، فِيهِ الهُدَى وَالنُّورُ، فَخُذُوا بِكِتَابِ اللهِ، وَاسْتَمْسِكُوا بِهِ» فَحَثَّ عَلى كِتَابِ اللهِ، وَرَغَّبَ فِيهِ، ثُمَّ قال: «وَأَهْلُ بَيْتِي، أُذَكِّرُكُمُ اللهَ في أَهْلِ بَيْتِي» رواه مسلم. وَقَدْ سَبَقَ بطُولِهِ.

712. హ్రజత్ జైద్ బిన్ అర్ఖమ్ (రజి) కథనం :

"ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మా మధ్య నిలబడి ఉపన్యాసం ఇచ్చారు. ముందుగా ఆయన దేవుని ప్రశంసల్ని, ఆయన పొగడ్తల్ని స్తుతించారు. ప్రజలకు హితోపదేశం చేశారు. ఆ తరువాత ఇలా అన్నారు :

"ప్రజలారా! జాగ్రత్తగా వినండి! నేనూ ఒక మానవుణ్ణే. నా ప్రభువు దగ్గరి నుండి దూత వస్తే, (అందరిలాగే నేను కూడా) ప్రభువు పిలుపుకు హాజరు పలికి వెళ్ళి పోతాను. నేను మీ మధ్య రెండు బరు వైన వస్తువులు వదలివెళ్తున్నాను. వాటిలో మొదటిది : దైవగ్రంథము. అందులో (మనిషి జీవన) సంవిధాన ముంది. (సన్మార్గంపై నడిపించే) వెలుగు ఉంది. కనుక మీరు దైవగ్రంథాన్ని అనుసరిస్తూ దాన్ని గట్టిగా పట్టుకోండి."

ఆ విధంగా అప్పుడు దైవప్రవక్త (సల్లం) దైవగ్రంథాన్ని ఆచరించమని ప్రజలను

ప్రోత్సహించారు. దానిని అనుసరించ మని పురికొల్పారు. తరువాత ఇలా అన్నారు :

ఇక (రెండో విషయం) నా కుటుంబీకులకు సంబంధించినది. నా కుటుంబీకుల విషయంలో నేను మీకు దేవుణ్ణి గుర్తుచేస్తున్నాను. (ముస్లిం)

713. హజ్రత్ అబూ సులైమాన్ మాలిక్ బిన్ హువైరిస్ (రజి) కథనం : ఒకసారి మేము దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళాం. అక్కడికి వెళ్ళిన మేమంతా దాదాపు సమవయస్కులైన నవయువకులం. ఆయన దగ్గర మేము ఇరవై రాత్రులు గడిపాం. ఆయన చాలా దయామయులు, మృదు మనస్కులు. మాకు మా వాళ్ళు గుర్తొస్తున్నారని గ్రహించి ఆయన మమ్మల్ని మా ఇండ్ల విషయాల గురించి అడిగారు. మేమాయనకు మా వివరాలన్నీ తెలియజేశాం.

అంతా విన్న తరువాత ఆయన మమ్మల్ని (మా స్వస్థలానికి సాగనంపుతూ) "మీరు మీ వాళ్ళ దగ్గరికి వెళ్ళిపోండి. మీ వాళ్ళలోనే ఉండి వారికి (ధర్మం గురించి) బోధించండి. (మంచిని గురించి) ఆదేశించండి. ఫలానా వేళకు ఫలానా నమాజు చేయండి, ఫలానా వేళకు ఫలానా నమాజ్ చేయండి. నమాజ్ వేళ

٧١٣ - وعن أبي سُلَيمَانَ مَالكِ بْنِ الحُوَيرِثِ رضي الله عنه قال: أَتَيْنَا رسولَ اللهِ ﷺ وَنحنُ شَبَبَةٌ مُتَقَارِبُونَ، فَأَقَمْنَا عِنْدَهُ عِشْرِينَ لَيْلَةً، وكانَ رسولُ اللهِ ﷺ رَحِيماً رَفِيقاً، فَظَنَّ أَنَّا قَدِ اشْتَقْنَا أَهْلَنَا، فَسَأَلَنَا عَمَّنْ تَرَكْنَا مِنْ أَهْلِنَا، فَأَخْبَرْنَاهُ، فقال: «ارجعُوا إلى أَهْلِيكم، فَأَقِيمُوا فِيهِمْ، وَعلِّموهُم وَمُرُوهُمْ، وَصَلُّوا صَلاةَ كَذَا في حِينِ كَذَا، وَصَلُّوا كَذَا في حِينِ كَذَا، فَإِذَا حَضَرَتِ الصَّلاةُ فَلْيُؤَذِّنْ لَكُمْ أَحَدُكُمْ، وَلْيَؤُمَّكُمْ أَكبَرُكُم»

అయినప్పుడు మీలో ఒకరు అజాన్ ఇవ్వాలి. అందరిలోకెల్లా ఎక్కువ వయస్సున్న వ్యక్తి నమాజ్ చేయించాలి" అని హితోపదేశం చేశారు. *(బుఖారీ - ముస్లిం)*

బుఖారీలోని వేరొక ఉల్లేఖనంలో ఈ వాక్యం అదనంగా ఉంది: "మీరు నన్ను ఏవిధంగా నమాజ్ చేస్తున్నట్లు చూశారో ఆ విధంగా నమాజ్ చేయండి."

متفقٌ عليه. زَاد البخاري في رِوايةٍ له: «وَصَلُّوا كَمَا رَأَيْتُمُونِي أُصَلِّي». قوله: «رَحِيماً رَفِيقاً» رُوِيَ بفاءٍ وقافٍ، ورُوِيَ بقافين.

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1. ఈ హదీసు యువకుల్లో ధార్మిక విద్య నేర్చుకోవాలనే ఆకాంక్ష ఉండాలని ప్రబోధిస్తోంది. హదీసులో చెప్పబడినట్లు ఒకానొక తెగకు చెందిన కొందరు యువకులు ధార్మిక విద్యను అభ్యసించాలనే పట్టుదలతో తమ ఆప్తుల్ని, ఆత్మీయులందర్నీ వదలి ఎంతో దూరం ప్రయాణంచేసి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళారు. దీనిద్వారా విద్యాభ్యాసం కోసం అవసరమైతే దూరప్రాంతాలకు, విదేశాలకు కూడా వెళ్ళాలన్న విషయం బోధపడుతోంది.
2. ధార్మిక విద్యను అభ్యసించిన తరువాత తెలియని వారికి దాన్ని బోధించాలి.
3. నమాజ్ చేయటం కోసం ముందుగా అజాన్ ఇవ్వాలి.
4. అందరిలోకీ ఎక్కువ వయస్సున్న వ్యక్తి సామూహిక నమాజ్‌కు సారథ్యం వహించాలి. అందరూ సమవయస్కులై ఉన్నప్పుడు అందరికన్నా బాగా ఖుర్‌ఆన్ పారాయణం చేయగలిగే వ్యక్తి నమాజ్‌కు నేతృత్వం వహించాలి. ఆ తర్వాత ఖుర్‌ఆన్ హదీసుల జ్ఞానంలో అందరికన్నా నిష్ణాతుడైన వ్యక్తి నమాజ్ చేయించటానికి అర్హుడిగా పరిగణించబడతాడు.
5. అజాన్, ఇమామత్‌ల గురించి దైవప్రవక్త (సల్లం) చేసిన బోధనల సారం ఏమిటంటే, ఎక్కడయినా, ఏ సమయంలోనయినా అజాన్ ఇచ్చి సామూహికంగా నమాజ్ చేయటానికి కృషిచేయాలి.

714. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం : ఒకసారి నేను ఉమ్రాకు వెళ్ళటానికి దైవప్రవక్త (సల్లం) అనుమతి కోరాను. అప్పుడు ఆయన అనుమతి ఇస్తూ, "సోదరా! (ఉమ్రాలో) నువ్వు దేవుణ్ణి ప్రార్థించేటప్పుడు మమ్మల్ని

٧١٤ - وعن عُمَرَ بنِ الخطَّاب رضيَ اللهُ عنه قال: اسْتَأْذَنْتُ النبيَّ ﷺ في العُمْرَةِ، فَأَذِنَ، وقال: «لا تَنْسَنَا يَا أُخَيَّ مِنْ دُعَائِكَ»، فقالَ كَلِمَةً مَا يَسُرُّنِي أَنَّ لي بِهَا الدُّنْيَا. وفي رواية قال: «أَشْرِكْنَا

يَا أُخَيَّ فِي دُعَائِكَ». رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

మరచిపోకు" అని అన్నారు. ఆయన అన్న ఆ మాటకు నేనెంత పొంగిపోయానంటే, మొత్తం ప్రపంచం నా సొంతమయినా నాకు అంత ఆనందం కలిగేది కాదు.

వేరొక ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : "సోదరా! నీ ప్రార్థనలో మమ్మల్ని కూడా చేర్చుకో."

*(దీనిని అబూదావూద్ మరియు తిర్మిజీలు వెలికితీశారు. తిర్మిజీ దీనిని 'హసన్' మరియు 'సహీహ్'గా పేర్కొన్నారు.)*

٧١٥ ـ وعن سالم بن عَبْدِ اللهِ بن عُمَرَ أَنَّ عَبْدَ اللهِ بْنَ عُمَرَ رضي الله عنهما كَانَ يَقُولُ لِلرَّجُلِ إِذَا أَرَادَ سَفَراً: ادْنُ مِنِّي حَتَّى أُوَدِّعَكَ كَمَا كَانَ رسولُ اللهِ ﷺ يُوَدِّعُنَا، فيقولُ: «أَسْتَوْدِعُ اللهَ دِينَكَ، وَأَمَانَتَكَ، وَخَوَاتِيمَ عَمَلِكَ». رواه الترمذي، وقال: حديث حسن صحيح.

715. హజ్రత్ సాలిమ్ (రజి) కథనం : హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ప్రయాణానికి నిశ్చయించుకున్న వ్యక్తిని ఉద్దేశ్యించి ఇలా అనేవారు: "దగ్గరకు రా. దైవప్రవక్త (సల్లం) మమ్మల్ని సాగనంపిన విధంగా నేను నిన్ను సాగనంపుతాను. ఆయన మమ్మల్ని ఈ విధంగా ఆశీర్వదించి సాగనంపేవారు:

"అస్తౌదివుల్లాహ దీనక, వ అమానతక, వ ఖవాతీమ అమలిక."

"నేను నీ ధర్మాన్ని, నీ నిజాయితీని, నీ ఆచరణల ముగింపుని దేవునికి అప్పజెబుతున్నాను."

*(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి 'హసన్', 'సహీహ్'గా పేర్కొన్నారు.)*

٧١٦ ـ وعن عبدِ اللهِ بن يَزِيدَ الخَطْمِيِّ الصَّحَابِيِّ رضي الله عنه قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ إذا أَرَادَ أَنْ يُوَدِّعَ

716. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ యజీద్ ఖత్మీ సహాబీ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఏదయినా సైనిక దళాన్ని సాగనంపినప్పుడు ఈవిధంగా ఆశీర్వదించి మరీ సాగనంపేవారు: "నేను మీ

الجَيْشَ قَالَ: «أَسْتَوْدِعُ اللهَ دِينَكُمْ، وَأَمَانَتَكُمْ، وَخَوَاتِيمَ أَعْمَالِكُمْ». حديث صحيح، رواه أبو داود وغيره بإسناد صحيح.

ధర్మాన్ని, మీ నిజాయితీని, మీ ఆచరణల ముగింపుని దేవునికి అప్పజెబుతున్నాను."
(అబూదావూద్, దీని ఆధారాలు ప్రామాణికమైనవి.)

*(సుననె అబూదావూద్‌లోని జిహాద్ ప్రకరణం)*

٧١٧ - وعن أنسٍ رضي الله عنه قال: جَاءَ رَجُلٌ إلى النَّبِيِّ ﷺ فقال: يا رَسُولَ اللهِ! إني أُرِيدُ سَفَراً، فَزَوِّدْني، فَقَالَ: «زَوَّدَكَ اللهُ التَّقْوَى» قال: زِدْني، قال: «وَغفَرَ ذَنْبَكَ»، قال: زِدْني، قال: «وَيَسَّرَ لَكَ الخيرَ حَيْثُمَا كُنْتَ» رواه الترمذي وقال: حديث حسن.

717. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి, "దైవప్రవక్తా! నేను (ఓ చోటుకి) ప్రయాణం చేయాలనుకుంటున్నాను. కనుక నాకు ప్రయాణ సామగ్రిని ప్రసాదించండి (అంటే నన్ను ఆశీర్వదించండి)" అని అడిగాడు. "దేవుడు నీకు భక్తి సామగ్రిని ప్రసాదించుగాక!" అని ఆశీర్వదించారు. దైవప్రవక్త (సల్లం). ఇంకా ఆశీర్వదించమని అడిగాడా వ్యక్తి. దైవప్రవక్త, "దేవుడు నీ పాపాలను క్షమించుగాక!" అని ఆశీర్వదించారు. ఆ వ్యక్తి మరింత సామగ్రి కావాలన్నాడు. అప్పుడు, "నువ్వెక్కడున్నా దేవుడు నీ కోసం మంచిని సులభం చేయుగాక!" అని ఆశీర్వదించారు ఆయన.

*(తిర్మిజీ దీనిని ఉల్లేఖించి, 'హసన్' కోవకు చెందినదిగా పేర్కొన్నారు.)*